GENERAL NEWS జనరల్
ఆదివారం,
జూలై 07, 2024
క్విక్ టుడే
3

GENERAL NEWS జనరల్
ఆదివారం,
జూలై 07, 2024
క్విక్ టుడే
3

GENERAL NEWS జనరల్
ఆదివారం, జూలై 07, 2024
క్విక్ టుడే
3

GENERAL NEWS జనరల్
ఆదివారం, జూలై 07, 2024
క్విక్ టుడే
3

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ కృషి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 7. (క్విక్ టుడే న్యూస్ ) :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశాడని అన్నారు. అణగారిన వర్గాల కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు చేశాడని అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం పార్టీశ్రేణులంతా పనిచేయాలని తెలిపారు. ఏఐసిసి నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ,తిప్పర్తి మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, పోలే జయకుమార్, బోగరి రాంబాబు, గురిజ వెంకన్న, వెంకట్ రెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, తోలకొప్పుల గిరి, దాసరి విజయ్, బైరు ప్రసాద్, సిద్ధార్థ, మనిమద్ది సాయి, నరేష్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మద్దెల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 6, (క్విక్ టుడే): ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో గల కార్యాలయం నందు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ వర్ధంతి వేడుకలు జరిగాయి. అనంతరం జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ బీహార్ లోని చాంద్వా అనే ఒక గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ పాఠశాల దశలోనే అంటరానితనాన్ని అనుభవించి ఈ సమాజంలోని అసమానతలను తొలగించాలంటే విద్య ఒక్కటే మార్గమని కష్టపడి ఉన్నత విద్యలభ్యసించి అటు స్వాతంత్ర ఉద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించడం జరిగిందని పేర్కొన్నారు. రాజకీయాల్లో కూడా క్రియాశీలక పాత్ర వహిస్తూ అతిపిన్న వయసులో 27వ సంవత్సరంలోనే లెజిస్లేచర్ కౌన్సిల్ కు ఎన్నికై ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తిగా రికార్డుల ఎక్కారని తెలిపారు. అంతేగాక ఐదు దశాబ్దాలు వరుసగా లోక్ సభకు ఎన్నికైన పార్లమెంటేరియన్‌గా రికార్డులు సృష్టించి స్వర్గీయ ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కార్మిక శాఖను రక్షణ శాఖను వ్యవసాయ శాఖను పౌరసరఫరాల శాఖను సమర్థవంతంగా నిర్వహించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తొలుత స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లిశంకర్, మరొక రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకన్న, సంఘ రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, దళిత సామాజిక వాది జర్నలిస్ట్ మందా సాంబయ్య, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుండా రమేష్, అంబేద్కర్ సంఘ కార్యదర్శి వైద్యవిద్వాన్ డాక్టర్ జోసెఫ్, వంశీ, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి




గుండాల, క్విక్ టుడే, గుండాల : స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్కర్త దేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని రామ్ విగ్రహానికి జలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వర్ధంతిని నిర్వహించారు ఈ సందర్భంగా టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ దళిత దండు నాయకులు సిరిపురం దశరథ లు మాట్లాడుతూ సమాజంలో ఎందరో జన్మిస్తుంటారు గతిస్తూనే ఉంటారు కానీ కొందరు మాత్రమే కార్యం కోసం జన్మించి ఆ కార్యాన్ని పూర్తి చేసి భౌతికంగా ఈ లోకానికి దూరమై ప్రజల హృదయాల్లో నిత్యం జీవించే ఉంటారు వారిని కారణజన్ములు అంటారు భారత మాత ముద్దుబిడ్డ నవభారత నిర్మాణ సారధి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ఇలాంటి మహానుభావుల గురించి నేటి తరానికి తెలిసే విధంగా ప్రభుత్వమే వీరి గురించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొండలరావు యాదగిరి నరేష్ సైదులు రాజమల్లు కళ్యాణ్ సోమనర్సయ్య భరత్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థకు మనుగడ

**దేశ సంపదను కార్పోరేట్లకు దోపిపెడితే చూస్తూ ఊరుకోం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా**

**బొగ్గుగనుల వేలంను నిరసిస్తూ సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట రిలే దీక్షలు ప్రారంభం**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 6, (క్విక్ టుడే):** బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థకు మనుగడ ఉంటుందని కోల్ బెల్ట్ ప్రాంతాల యువతకు ఉపాది అవకాశాలు లభిస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకుతోపాటు ఇతర బొగ్గుబ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు చేపట్టనున్న రిలే నిరాహారదీక్షల తొలిరోజు శిభిరాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కుబేరులకు కట్టబెట్టి మరింత కుబేరులను చేసే చర్యలకు పాల్పడుతోందని ఇది పరోక్షంగా ఆర్థిక నేరానికి పాల్పడటమేనన్నారు. ప్రజలకు చెందాల్సిన బొగ్గు నిక్షేపాలు బడాబాబులకు కట్టబేడతామంటే చూస్తూ ఊరుకోబోమని ప్రజా ఉద్యమాలతో మోడీకి కంటిమీద కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. బొగ్గు వెలికితీతలో సుధీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని లాభాలకోసం పనిచేసే ప్రభుత్వేతర ప్రైవేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను అప్పగించడం పరోక్షంగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే చర్యల్లో భాగమేనని తెలిపారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ పరిశ్రమలంటే కేంద్రానికి నిర్లక్ష్యమెందుకో సమాదానం చెప్పాలన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునే భాద్యత తెలంగాణ సమాజంపై ఉందని అందుకోసం విపక్ష పార్టీలు కార్మిక సంఘాలు చేపట్టబోయే ఆందోళన పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బొగ్గగనుల వేలం పాటను నిరసిస్తూ చేపట్టిన వారం రోజుల నిరసన దీక్షలు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, వి.మల్లికార్జున్ రావు, ఎస్.వి.రమణమూర్తి, జె.గట్టయ్య, రాము, కిష్టాపర్, సందెబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర్రావు, చంద్రయ్య, బండారు మల్లయ్య, నాగయ్య, భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, గోపి కృష్ణ, టి.లక్ష్మినారాయణ, నూనావత్ గోవిందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# స్వాతి స్కూల్ లో రసవత్తరంగా ఎన్నికల సందడి

**విద్యార్థులకు ఇక లీడర్ గిరి**

**ఎస్పిఎల్, ఏఎస్పిఎల్‌కు పోటీ**

**ప్రశాంతంగా మాక్ ఎన్నికలు**

**గెలిచిన అభ్యర్థులకు అభినందనల పర్వం**

**విద్యార్థులలో వెల్లివిరిసిన ఆనందం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 6, (క్విక్ టుడే):** విద్యార్థులకు ఇప్పటి నుండే వివిధ రంగాల్లో స్పష్టమైన అవగాహన కల్పించేందుకు పాల్వంచ పరిధిలోని బొల్లోరిగూడెంలో ఉన్న స్వాతి స్కూల్ యాజమాన్యం శ్రీకారం చుట్టింది. విద్యార్థిని విద్యార్థులకు లీడర్ల గిరి ఉండాలనే ఉద్దేశంతో ఓటింగ్ పద్ధతి ద్వారా విద్యార్థులు లీడర్లను ఎన్నుకోవడం జరిగింది. శనివారం స్వాతి స్కూల్ నిలయంలో ఎస్ పి ఎల్, ఏ ఎస్ పి ఎల్ కు మధ్య ఎన్నికల పోటీ జరిగింది. ఎస్ పి ఎల్ నుండి పోటీలోని ఉజ్వల్ అభినవ్, ఇష్రత్, హర్ష, కమల్ లు ఉండగా ఏ ఎస్ పి ఎల్ నుండి జ్యో సహస్ర, జల వాహిని, శ్రావణ్ బాబు, శ్రావణ్ కుమార్ లు నిలబడ్డారు. ఎస్ పి ఎల్ నుండి ఉజ్వల్ అభినవ్ కు 95 ఓట్లతో విజయం సాధించారు. అదేవిధంగా ఏ ఎస్ పి ఎల్ నుండి జ్యో సహస్ర 175 ఓట్లతో గెలుపొందారు. వినూత్న రీతిలో స్వాతి స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు పెద్దదిక్కు ఉండాలనే సంకల్పంతో అసెంబ్లీ పార్లమెంట్ తరహాలో ఎన్నికల ఓటింగ్ నిర్వహించి లీడర్లను ఎన్నుకునే విధంగా చేయడం పట్ల ఇటు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

**లీడర్లుగా ఎన్నికైన వారికి అభినందనలు...**

స్వాతి స్కూల్ నిలయంలో విద్యార్థిని విద్యార్థులకు లీడర్ గిరి కల్పించేందుకు శనివారం యాజమాన్యం నిర్వహించిన ఎన్నికల ఓటింగ్ పద్ధతి విజయవంతంగా జరిగింది. ఎన్నికల నేపథ్యంలో స్కూల్ ఆవరణమంతా విద్యార్థిని విద్యార్థులతో సందడిగా మారింది. అంతేకాకుండా ఇరువైపులా గెలుపొందిన లీడర్లకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలపడం జరిగింది. ఏది ఏమైనా స్వాతి స్కూల్ యాజమాన్యం కొత్త పద్ధతిలో లీడర్షిప్ గిరికి ఓటింగ్ పద్ధతి నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొనడం గమనార్హం.






## గుండాల మండలానికి

# సాగునీరు అందించాలి



**గుండాల, క్విక్ టుడే :** గుండాల నవాపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పోరుయాత్రలో భాగంగా గుండాల మండలంలోని సాగునీటి కాలువలను పరిశీలించి మాట్లాడుతూ దశాబ్దాలుగా గుండాల మండల వెనుకబాటుకు పాలకవర్గాలే ప్రధాన కారణమని విమర్శించారు.గుండాల మండలంలో విద్య,వైద్యం రంగాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రభుత్వ చిన్నచూపు వల్ల ప్రజలు ప్రైవేటు వైపు వెళుతున్నారని అన్నారు. సాగునీటి కాలువలు నిర్మించి పదేళ్లు దాటిన సాగునీరు అందించడంలో చిత్తశుద్ధి లేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల కాలువలు కంపచెట్లతో నిండిపోయాయని,చిన్న కాల్వలు తూములు నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని విమర్శించారు.అందుకే గత పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాయాత్ర చేపట్టామని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు గ్రామ,మండల స్థాయిలో పోరాట, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు, రైతు సంఘం జిల్లా నాయకులు పైల్ల యాదిరెడ్డి, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, బాలయ్య, లింగయ్య యాకన్న, సోమయ్య పాల్గొన్నారు.

# మొక్కుబడి చెల్లించుకున్న టిడిపి నేతలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి



కళ్యాణదుర్గం జులై 6 క్విక్ టుడే న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అత్యధిక మెజార్టీతో గెలిచిన, బోరంపల్లి గ్రామంలో టిడిపికి మెజార్టీ వచ్చిన సందర్భంగా మొక్కుబడిగా కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం లో 216 టెంకాయలు కొట్టి, భక్తులకు అన్నదానం చేసి గ్రామ టిడిపి నాయకులు మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి హాజరై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసారు.ఉదయాన్నే ఎమ్మెల్యే లిఅమిలినేని సురేంద్ర బాబు, టిడిపి నాయకులు రాజగోపాల్ కుటుంబ సభ్యులు మీద అర్చన చేసి గ్రామ పెద్దలు మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, రాంమోహన్, గొల్ల మాజీ సర్పంచ్ రాంమోహన్, బోరంపల్లి సీనియర్ నాయకులు మారెప్ప,శర్మస్, మల్లికార్జున, రంగారెడ్డి, వెంకటేశులు, మల్లయ్య, గోపాల్, ఆదినారాయణ రెడ్డి, జయరాములు, గంగాధర, బ్రహ్మసముద్రం మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణంకు

# పెద్ద ఎత్తున విరాళాలు

### ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా అందజేస్తున్న పింఛన్ దారులు





**అనంతపురం జులై 6 క్విక్ టుడే న్యూస్ :** అమరావతి నిర్మాణం కోసం రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున విరాళాలు అందించేందుకు పలువురు ముందుకొస్తున్నారు. ముఖ్యంగా ఒకరి స్ఫూర్తితో మరొకరు విరాళాలు అందిస్తున్నారు. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ఈ విరాళాలు అందిస్తున్నారు. ముఖ్యంగా నెల నెల పింఛన్ తీసుకునే వారు కూడా తమ పింఛన్ సొమ్ము ఇచ్చేందుకు ముందుకొస్తుండటంతో కొంత ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. తాజాగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామ పింఛన్ దారులు 35వేలు, రెడ్డివారిపల్లి గ్రామ పింఛన్ దారులు 20వేల 6వందలు, కంచికుంట, కానగలకుంట పింఛన్ దారులు 45వేలు, పెనుబోలు గ్రామ పింఛన్ దారులు 36వేలు మొత్తం ఒక లక్ష 36వేల 6వందలరూపాయలను అమరావతి కోసం అందజేశారు. వెంకటాపురంతో పాటు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో సునీత చేతుల మీదుగా వారు పింఛన్ మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు. ఈసందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఇలా సామాన్యులు సైతం అమరావతి నిర్మాణం కోసం విరాళలు ఇచ్చేందుకు వస్తున్నారంటే ఆశ్చర్యం కల్గిస్తోందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ అమరావతి పై ఎంత ప్రేమ ఉందని.. మనకంటూ ఒక రాజధాని ఉండాలనే ఆకాంక్ష ఎంత బలంగా ఉందో అర్థమవుతోందన్నారు. కచ్చితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణం పూర్తి చేస్తారని సునీత అన్నారు.

# జీవో 10ని రద్దు చేయాలి

## సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి కలెక్టరేట్ ముందు దీక్షలు ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 7.(క్విక్ టుడే న్యూస్ ) :** అంగన్వాడీ ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ కలెక్టరేట్ ముందు దీక్షలు మహా ధర్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యల తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని అన్నారు.ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని, పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్కులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆమె అన్నారు. ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా,రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ టీచర్కు రెండు లక్షలు,హెల్పర్కు లక్ష, పెన్షన్ 8000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని దశలవారీగా జులై 10 నుండి 15 వరకు జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు, 15,16 తేదీలలో 48 గంటలు ఎమ్మెల్యే ఇళ్ల దగ్గర ధర్నాచేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్రఉపాధ్యక్షులు తుమ్మలవీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు గత 40 సంవత్సరాల నుండి పిల్లలకు తల్లులకుసేవలందించి అనేక అవార్డులు సంస్థకు తీసుకురావడానికి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామని గొప్ప గొప్ప మాటలు చెబుతూ, అంగన్వాడీలకు తీవ్ర అన్యాయానికి గురి చేశారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలో జీవో 10 ద్వారా సుమారు 600 మంది అతి తక్కువ పెన్షన్తో రిటైర్ కావలసిన పరిస్థితి వచ్చిందని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే కుల ఆలోచన చేసి జీవో 10ని రద్దుచేసి టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి నెలకు ఎనిమిది వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 10న అన్ని మండల ప్రాజెక్టు కేంద్రాలలో కోరికల దినంగా పాటిస్తూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం డిడబ్ల్యూఓ సక్కుబాయి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిలు దండెంపల్లి సత్తయ్య చింతపల్లి బయన్న, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి నాగమణి, ప్రధాన కార్యదర్శి బి పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు మన్నెమ్మ ,పరిపూర్ణ, సహాయ కార్యదర్శి కే రజిత ,జిల్లా నాయకులు యాదమ్మ , రాధా బాయ్, లక్ష్మి, ప్రమీల, సైదమ్మ, సునంద , సరిత, నాగమణి, స్వరాజ్యం, స్వప్న, అనిత, సుభాషిని ,అరుణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, వరికుప్పల ముత్యాలు, ఆదిమల్ల సుధీర్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

## చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూలై 6.(క్విక్ టుడే) :** విభజించు...పాలించు... అనే కాంగ్రెస్ కుహనా రాజకీయాలను వ్యతిరేకించిన జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. శనివారంబిజెపి జిల్లా కార్యాలయంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా" శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డీ మాట్లాడుతూ ఏక్ దేశమే దో విధాన్ దొ ప్రధాన్ దొ నిషాన్ నహి చలేగా నహి చలేగ అనే నినాదం తో దేశం మొత్తం ఏకీకృత్తం చేసిన మహనీయులు వారు అని కొనియాడారు. జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రాణత్యాగ ఫలితమే ఇవాళ జమ్మూకశ్మీర్ కు స్వేచ్ఛ లభించడం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఆర్టికల్ 370 రద్దుతో ఆయన కల సాకరమైంది. జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్ట్ అయిన ముఖర్జీ జూన్ 23, 1953లో పోలీసులు కస్టడీలోనే ప్రాణత్యాగం చేశారు స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశలో భరతమాత ముద్దుబిడ్డను కోల్పోవడం దేశ రాజకీయాలకు దేశ అభివృద్ధికి తీరని లోటు గా మిగిలింది అని తెలియచేసారు వారి యొక్క అడుగుజాడలో నడుస్తూ వారు కోరుకున్న హిందుత్వ అఖండ భారత్ ను నిర్మించడానికి నరేంద్ర మోడీ కి పాలనలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ నల్లగొండ జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షుడు దర్శన వేణు అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి గడ్డం మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి పగిడి మహేష్ బద్దం నగేష్ యూవ మోర్చా పట్టణ అధ్యక్షుడు దుబ్బాక సాయి మంగళపల్లి కిషన్, ఏరుకొండ హరి,ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా

# పెరిక మునికుమార్ నియామకం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 7. (క్విక్ టుడే న్యూస్ ) :** బిజెపి నల్లగొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా పెరిక మునికుమార్ నియమతులైనారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షునిగా పెరికే ముని కుమార్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సాహవంతుడు.. యువకుడు.. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పని చేస్తూ తనకు ఊహ తెలిసిన దగ్గర నుండి పార్టీ జెండాను పట్టుకొని.. బిజెపి సిద్ధాంతాలను పాటిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతున్నా వ్యక్తి పెరిక ముని కుమార్ అన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై.. పార్టీ కోసం జాతీయ భావంతో పనిచేసే నల్లగొండ పట్టణం పాతబస్తీకి చెందిన పెరిక ముని కుమార్ కి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రాన్ని శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందించడం జరిగిందనీ అన్నారు. పార్టీ కోసం పనిచేసేటువంటి ప్రతి సామాన్య కార్యకర్తను గుర్తించి బాధ్యతలు అప్పజెప్పుతూ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ఒక భారతీయ జనతాపార్టీలో ే సాధ్యమవుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఏ బి సి డి వర్గీకరణకు సంపూర్ణ మద్దతు



తెలియజేస్తూ సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల హామీ ఇవ్వడం అందరికీ తెలిసిన విషయం అన్నారు. వర్గీకరణ విషయంలో పూర్తి పరిష్కారం చూపించే విధంగా చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్నట్టు సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కచ్చితంగా ఏబిసిడి వర్గీకరణ జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. దళిత సమస్యలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పరిష్కారం చూపించే విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా కార్యచరణ రూపొందించి బిజెపి ప్రజా పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చింత ముత్యాలు రావు రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, గడ్డం మహేష్, ఏరుకొండ హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కంట్రోలర్ అధికారులు

# ఆకస్మిక దాడులు

## వైన్ షాపులు, హొటళ్లపై తనిఖీలు చేపట్టిన యంత్రాంగం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూలై 6. (క్విక్ టుడే న్యూస్) :**
నల్గొండ పట్టణంలోని పలు వైన్స్ వైన్ షాపుల మీద మరియు హొటల్స్ పై, జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి .జ్యోతిర్మయి, నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి స్వాతి తో కలిసి ఆకస్మిక దాడులు శనివారం నిర్వహించారు. వైన్ షాప్ యజమానుదారులు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ ఎస్ ఎస్ ఏ లైసెన్స్ అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్నందున నోటీసులు ఇవ్వడం జరిగింది. మరియు వాళ్లు అమ్మే ఆల్కహాల్ కూడా ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టంలోకు అనుకూలంగా లేవని అనుమానించి వివిధ రకాల ఆల్కహాల్ శాంపుల్స్ ని సేకరించడం జరిగింది. శాంపుల్స్ నివేదికల ఆధారంగా వారి మీద తీవ్రతను బట్టి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది. అలాగే కల్తీ మద్యం గాని, మద్యం ను మిస్ బ్రాండింగ్ చేసి అమ్మినట్లయితే కూడా చట్టపరమైనటువంటి కేసులు శిక్షలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.. అలాగే ప్రతి వైన్స్ వ్యాపారదారుడు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు తప్పనిసరిగా పొందాలని లేనియెడల ఐదు లక్షల జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించడం జరిగింది.





## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నిక



నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 6. (క్విక్ టుడే న్యూస్) : జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం తాత్కాలిక కమిటీని శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ వెంకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన కనుక వెంకటనారాయణ, గుర్రంపోడు మండలానికి చెందిన వెలుగు రవి, అనుముల మండలానికి చెందిన జినుకుల హరిప్రసాద్, తిప్పర్తి మండలం జొన్నలగడ్డ గూడెం కు చెందిన మెరుగు వెంకన్న, కట్టంగూరు మండలం ఈదులూరు కు చెందిన తౌడబోయిన అజయ్ కుమార్, మిర్యాలగూడెం కల్వపల్లికి చెందిన చెన్నబోయిన వీరయ్య,మిర్యాలగూడెం తడకమళ్ళ గ్రామానికి చెందిన చిన్నబోయిన జయమ్మ, దేవరకొండ కు చెందిన సింగం లక్ష్మి, నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన కోట్ల సైదయ్య,పీఏ పల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన సూరబోయిన శ్రీనయ్య, మునుగోడు కొంపెల్లి గ్రామానికి చెందిన సూరశంకర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని జిల్లా అధికారి వెంకయ్య తోపాటు సూపరింటెంట్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు నూతన కమిటీని శాలువలతో పూలమాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నిక నిర్వహించిన అధికారులకు సహకరించిన సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



### ప్రత్యేక పారిశుధ్య

# కార్యక్రమాన్ని నిర్వహించాలి

అన్నిమున్సిపాలిటీలు, గ్రామాలలో మూడు రోజులపాటు చేపట్టాలి

అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పిచ్చి మొక్కలు, చెత్తా, చెదారాన్ని తొలగించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూలై 6. (క్విక్ టుడే న్యూస్) :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో రానున్న 3 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణ తోపాటు, ఇతర ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని, చెత్తా, చెదారాన్నితీసివేయాలని ఇందుకుగానుగడ్డి, పిచ్చిమొక్కలు తొలగించేందుకు గ్రామ పంచాయతీలవారిగా గడ్డి కొత్త యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ మురికి కాలువలు నిండిపోకుండా చెత్తా,చెదారం అడ్డు రాకుండా తొలగించాలని, ప్రతి ప్రభుత్వ సంస్థ ఆవరణలో శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అన్నికార్యాలయాలలో తాగునీటిని ఏర్పాటు చేయడమే కాకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, అవన్నీ పనిచేసే పరిస్థితికి తీసుకురావాలని, ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయినా ,వేలాడుతున్నా సరిచేయాలని అన్నారు .బుధవారం వరకు అన్ని గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రంగా ఉంచాలని, గురువారం ప్రజావాణి తర్వాత వీటిని తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పారు.జిల్లాస్థాయిలో అన్ని కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టడం జరిగిందని, సోమవారం జిల్లా స్థాయి ప్రజావాణి తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని కార్యాలయాలను ఇన్చార్జి అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎక్కడైనా చెత్తా,చెదారం కనిపించినా, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా లేనట్లయితే సంబంధిత జిల్లా అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందనితెలిపారు.సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ సోమవారం సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఒక్కో గ్రామపంచాయతీ వారిగా సమగ్రంగా సమీక్ష చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం మండల స్థాయిలో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించాలని చెప్పారు .ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడమే కాకుండా ఆన్లైన్లో సైతం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్సు కు హాజరయ్యారు.

### మాజీ ప్రధాని డాక్టర్ బాబు

## జగ్జీవన్‌రామ్‌కు నివాళులు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి జులై 6, (క్విక్ టుడే న్యూస్) :** స్వాతంత్ర్య సమరయోధుడు, సమతావాది,దళిత జనబాంధవుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగజీవన్ రావ్ విగ్రహానికి, అరుంధతీయ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు ఊట్కూరు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మ్యా టీం
# అప్ర లి

వాటర్ డ్డి

# కేవీ ను
# జ ండి

# సంక్షేప ంద ళి

సరు ర్షం

# సంక్షేప ంద ళి

సరు ర్షం

## సింగరేణి వారసుతి పెంపు

## సింగరేణి వారసుతి పెంపు

# సంక్షేమ ంద లి

సరు ర్షం

# సంక్షేమ ంద లి

సరు ర్షం

## సింగరేణి వారసుతి పెంపు

## సింగరేణి వారసుతి పెంపు